టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 12
సంచిక : 77
పేజీలు : 3
శనివారం 25.10.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

భద్రాద్రి రామయ్య భక్తుడు

## పొయ్యి వెలిగిస్తే సింగరేణిగా...

### నేడు అరుదైన...

# భూ మూలకాల ఉత్పత్తి




**టి మీడియా, అక్టోబర్ 24, ప్రత్యేక ప్రతినిధి :**

తెలంగాణ అనగానే అందరికీ ఠక్కున గుర్తుకు వచ్చే వాటిలో ఒకటి సింగరేణి. ఈ బొగ్గు గనులకు వందల ఏళ్ల చరిత్ర ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆ సింగరేణి బొగ్గు గని ఎప్పుడు ఎలా ప్రారంభం అయిందో ఎవరికైనా తెలుసా? అసలు సింగరేణి బొగ్గు గనులను ఒక భద్రాద్రి రామయ్య భక్తుడు కనుగొన్నాడనే విషయం ఎంత మందికి తెలుసు? అదీ కూడా వంట వండటం కోసం పొయ్యి ఏర్పాటు చేస్తుండగా ఆ రాళ్లు మండి, అదే బొగ్గు గని అని అప్పటి నుంచి అక్కడ బొగ్గు తవ్వకాలు ప్రారంభమైనవి. పూసపల్లిలో 1928లో ప్రారంభమైన భూగర్భ గని, విలియం కింగ్ తెలంగాణలో తొలిసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందులో 1870 ప్రాంతంలో బొగ్గు నిల్వలు బయటపడ్డాయనే విషయం తెలిసిందే. అప్పట్నుంచి కూడా స్థానికులు ఇల్లెందును బొగ్గుట్టగా పిలవడం ప్రారంభించారు. భద్రాద్రి రామయ్య భక్తుడి కారణంగా నల్ల బంగారం ఉనికి వెలుగులోకి రావడం మాత్రం ఒకింత ఆశ్చర్య పరిచే అంశమే. 1870 ప్రాంతంలో ఓ కుటుంబం ఎడ్లబండిపై భద్రాచలం రాములవారి గుడికి వెళ్తూ రాత్రి సమయంలో ఇల్లెందు మండలంలోని సింగరేణి, పూసపల్లి గ్రామ సమీపంలో బస చేశారు.

### అరుదైన భూ మూలకాల ఉత్పత్తి

బొగ్గు ఉత్పత్తితోనే ఆగిపోకుండా సింగరేణి ఇటీవల వ్యాపార విస్తరణ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఖనిజ రంగంలో ప్రవేశించింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో అరుదైన భూ మూలకాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) గుర్తించి, ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గురువారం కేంద్ర ప్రభుత్వ అధికార పరిశోధన సంస్థ ఎన్ఎఫ్‌టీడీసీ(నాన్-ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్)తో ఒప్పందం కుదుర్చుకుంది.ఈ క్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, ఎన్ఎఫ్‌టీడీసీ డైరెక్టర్ బాలసుబ్రమణియన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు, జీఎంలు శ్రీనివాస్, రాందాస్, శ్రీనివాసరావు, ఎన్ఎఫ్‌టీడీసీ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ లోకేశ్వర్‌రావు పాల్గొన్నారు. అరుదైన భూ మూలకాల ఉత్పత్తికి ప్రయోగాత్మకంగా కొత్తగూడెం ప్రాంతంలో ప్లాంటు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సింగరేణి సీఎండీ బలరాం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు.





అప్పుడు వంటకు సిద్ధమైన ఆ కుటుంబం అక్కడ కన్పించిన నల్లటి రాళ్లను పోలిన వాటిని పొయ్యిగా అమర్చారు.కట్టెలతో పాటు పొయ్యికి అమర్చిన రాళ్లు కూడా నిప్పు కణికలుగా మారడం చూసి వారు ఆశ్చపోయారు. అవి ఎంతకీ ఆరకపోవడాన్ని గుర్తించి ఇంకా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న బ్రిటిష్ అధికారి విలియం కింగ్ హైదరాబాద్? దక్కన్? కంపెనీ లిమిటెడ్? ద్వారా 1889లో అక్కడ బొగ్గు తవ్వకాలను ప్రారంభించారు. ఇలా బొగ్గు ఉత్పత్తి మొదలైంది. ఆ తర్వాత 1928లో సింగరేణి సంస్థ ఆవిర్భవించింది. ఇలా ఖమ్మం, కొత్తగూడెం, జయశంకర్? భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో భూగర్భ, ఉపరితల గనుల ఏర్పాటుకు అప్పుడే బీజం పడింది.

---

మట్టి మాఫియా

# ఆగడం లేదు



- అధికారుల చర్యలు మాటల్లోనే
- దందా లో పంచాయతీ ట్రాక్టర్

**టీ మీడియా,అక్టోబర్ 24, సింగరేణి (కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో మట్టి మాఫియా బీభత్సం ఆగేదే లేదు. రాత్రి-పగలు తేడా లేకుండా ప్రభుత్వ భూములు, చెరువులు, గుట్టల నుంచి మట్టి అక్రమంగా తరలింపులు కొనసాగుతూనే ఉన్నాయి. నిన్న టీ మీడియా లో వచ్చిన మట్టి మాఫియా రాజ్యం అధికారుల నిర్లక్ష్యం అనే వార్తపై చర్చ మొదలైనప్పటికీ, అధికార యంత్రాంగం మాత్రం ఇంకా మెలకువ చూపించకపోవడం ఆగ్రహానికి గురిచేస్తోంది.

### చెప్పడం తప్ప చర్య లేదు

తహసీల్దార్, మైనింగ్, పోలీస్ శాఖల మధ్య బాధ్యతలు ఒకరిపై ఒకరు నెట్టేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పొలంపల్లి, ఉసిరికాయలపల్లి, నాగయ్యగుంపు గుట్ట, ఇల్లందు రోడ్డు పరిసర ప్రాంతాల్లో రాత్రివేళల్లో భారీ వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయని సమాచారం. ఇంకా జేసీబీలు చీకట్లో గర్జిస్తే - పగలు లారీలు పరిగెడుతూనే ఉన్నాయి.

### పర్యావరణానికి ముప్పు

మట్టి తవ్వకాలు కారణంగా చెరువులు, గుట్టలు నాశనమవుతుండగా, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా కొనసాగితే వచ్చే వేసవిలో నీటి సమస్యలు తీవ్రమవుతాయి అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

**అధికారుల నిశ్శబ్దం ప్రశ్నార్థకం**

మిగతా 2లో...



# తీగల వంతెన పనులు వేగవంతం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అభివృద్ధి పనులపై సమీక్ష



**టీ మీడియా,అక్టోబర్24,ఖమ్మం:**

మిగతా 2లో...

# అంగన్వాడిలలో పిల్లల హాజరు శాతం పెంచాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**టీ మీడియా , అక్టోబర్ 24 , మహబూబాబాద్:**అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలనీ,సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేకదృష్టిపెట్టాలని,అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత,లతో కలిసి జిల్లా లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడి సిడిపిఓలు, సూపర్ వైజర్స్ , టీచర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (1435) అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, హెల్త్, శానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు, సిబ్బంది హాజరు శాతం పక్కాగా గమనించాలని సూచించారు,జిల్లాలో సామ్ (188), మామ్ (840) లపై దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పౌష్టిక ఆహారం అందించాలని, ఉదయం 9, 10, 11, గంటలకు షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ ద్వారా హాజరు వివరాలను పరిశీలించాలని ఆదేశించారు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ పథకాలపై రూపొందించే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని సూచించారు.

జిల్లా ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో కలిసి పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితులను షెడ్యూల్ ప్రకారం గమనిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు. హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని ఆయన సూచించారు. అంగన్వాడి సిడిపివోలు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పక్కాగా ప్రతి కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, శిరీష, ఎల్లమ్మ, నీలోఫర్, కమల, లక్ష్మి, డాక్టర్ ప్రత్యూష, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే నిర్వాసిత రైతులకు న్యాయం చేయండి

- మార్కెట్ రేటుతో పరిహారం ఇవ్వాలి
- గ్రామసభలో వినతి



**టీ మీడియా, అక్టోబర్ 24,సింగరేణి(కారేపల్లి) :** రైల్వే డబ్లింగ్ ట్రాక్ క్రింద భూములు కోల్పతున్నామని తమకు న్యాయం చేయాలని పేదల్కెన భూ నిర్వాసితులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైల్వే ట్రాక్ భూనిర్వాసితులతో గ్రామసభ నిర్వహించారు. ఈసభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ) రాజేశ్వరి పాల్గన్నారు. ఈ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పాల్గొని భూసేకరణ నిబంధనలను వెల్లడిరచారు. భూ నిర్వాసితులు ఇచ్చిన విన్నపాలను కూడా ఉన్నతాధికారులకు నివేధిస్తానని గ్రామసభలో తెలిపారు. సింగరేణి మండలంలో రెవిన్యూ గ్రామం ఒకటే ఏజన్సీ పరిధిలో లేదని దీంతో ఇక్కడ భూములు, ఇండ్ల స్థలాలు ధరలు విపరీతంగా ఉన్నాయని బాధితులు తెలిపారు. తమకు ఉన్న కొద్దిపాటి భూమి, ఇండ్లు రైల్వే ట్రాక్ క్రింద కోల్పోవటంతో వాటిని తిరిగి వేరే ప్రాంతంలో కొనుగోలు చేయటం సాధ్యంకాకుండా ఉందని నిర్వాసితులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు విన్నవించారు. మార్కెట్ వ్యాల్యూ చూసినా కారేపల్లికి చెందిన భవనాసి గణేష్ సర్వే నెంబర్ 200/2/1/1 లో రూ .91,48,000 చూపుతోందని , గుండెబోయిన కోటేశ్వరరావుకు చెందిన సర్వేనెంబర్ 77ఆ/2 లో రూ .11,25,000 గా నమోదయిందని ,ఇదే గ్రామానికి చెందిన ముండ్ల సుధాకర్ సర్వేనెంబర్ 52అ/6 లో రూ.11,25,000 గా భూభారతిలో మార్కెట్ వాల్యూ నమోదయి ఉన్నదని పేర్కొన్నారు.ఈ ముగ్గురు రైతుల పేర్లు భూసేకరణ ఫైనల్ గెజిట్ జాబితాలో ఉన్నాయి. కాబట్టి ఈ మార్కెట్ వ్యాల్యూలను కూడా పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని భూ నిర్వాసితులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను వేడుకున్నారు. ఈ గ్రామసభలో తహసిల్దార్ అనంతుల రమేష్, రైల్వే జేఈ శ్రీకాంత్, ఏవో బట్టు అశోక్ కుమార్, సర్వేయర్ కిరణ్ పాల్గొన్నారు.

**ప్రత్యామ్నాయం, మెరుగైన పరిహారం ఇవ్వాలి**

రైల్వే ట్రాక్ భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రత్యామ్నాయ భూములు, ఇండ్ల స్థలాలు చూపటంతో పాటు మెరుగైన పరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. నిర్వాసితుల గ్రామసభకు హాజరైన ఆయన నిర్వాసితులతో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం భూ నిర్వాసితుల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో మెరుగైన ప్యాకేజీ సాధనకు కార్యాచరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), సురేందర్ మనియార్, తొగరు శ్రీను, బీఆర్ఎస్ నాయకులు గౌసుద్దీన్, బీజేపీ నాయకులు తురక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి మాఫియా ఆగడం లేదు

ఈ స్థాయిలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నా సంబంధిత శాఖలు మాత్రం ఫీల్డ్‌లోకి దిగడంలేదు. అధికారులు ఎప్పుడు వస్తారో అప్పుడే యంత్రాలు మాయం అవుతాయి.అని ప్రజలు వ్యంగ్యంగా చెబుతున్నారు. ఈ మాఫియాకు ఎవరు వెనుక ఉన్నారో అందరికీ తెలుసు కానీ చెప్పేందుకు భయపడు తున్నారు.అని ఒక గ్రామ పెద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజలు డిమాండ్ చేస్తున్నారు**

తక్షణమే సంయుక్త బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు చేయాలి. అక్రమంగా మట్టి తరలించే వాహనాలను స్వాధీనం చేసుకోవాలి. మాఫియా దందా లోపాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలు అడుగుతున్నారులి మండలంలో చట్టం ఉందా? లేక మట్టి మాఫియాదే రాజ్యమా అని...అధికారుల కనుసన్నల్లోనే ఈ మట్టి మాఫియా జరుగుతుంది అనడానికి ఈ గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఏ నిదర్శనం.

# తీగల వంతెన పనులు వేగవంతం

ఖమ్మం మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభతరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్ తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.తీగల వంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్%ఉ%బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, పాల్గొన్నారు.

## స్థానికత ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు

- హరి సింగ్ రాథోడ్



**టీ మీడియా,అక్టోబర్ 24 , కామేపల్లి:** మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హరి సింగ్ రాథోడ్ విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రలోఉన్న గిరిజన ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయాల కుఅరికట్టే ఎందుకు దశలవారీగా తమ హక్కులను కాపాడుకుంటూ ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించే ముందుకు రావాలని వారు కోరారు జీఓ.ఎమ్మెస్.నెంబర్.317 ప్రభావముతో స్థానికతను కోల్పోయిన ఉద్యోగులకు సాధ్యమైనంతవరకు స్థానిక ఆధారాల ప్రకారం జిల్లాకు కేటాయించడం కొరకు జీవో. ఎంఎస్.నెంబర్.190, ప్రకారం షరతులతో కూడిన బదిలీలు డిప్యూటేషన్లు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది. సిఆర్టిల స్థానంలో కూడా ఖాళీలుగా పరిగణించాలి,మెడికల్ గ్రౌండ్/స్పౌస్/స్థానికత ఆప్షన్ల ప్రకారం ఇతర జిల్లాల వారిని వారివారి జిల్లాకు బదిలీ/ డిప్యూటేషన్ అవకాశం కల్పించి వారి పోస్టులను ఖాళీ చూపించాలి.అదేవిధంగా ప్రతి తరగతిలో సెక్షన్ల ప్రకారం అవకాశం ఉన్న ఖాళీలను ప్రకటించాలి. ఖమ్మం జిల్లా లోకల్ క్యాడర్ అందరికి జిపియస్ పాఠశాల,ఆశ్రమపాఠశాల, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో సర్దుబాటు చేయాలి,ప్రతి ఆశ్రమ కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో యల్ ఎఫ్ యల్ హెచ్ యమ్ పోస్టులను చూపించి బదిలీలు/డెప్యూటేషన్లు సివియారిటీ ప్రకారం ఆర్డర్ ఆఫ్ మెరిట్ నుసరించి కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్స్ వైపు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి.విద్యా శాఖ మంత్రి విద్య కమిషనర్ ఆఫ్ డైరెక్టర్ వారికి ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ వారు కోరారు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు






**టీ.మీడియా,అక్టోబర్24 ,చింతూరు:**అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని చింతూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు లైంగిక వేధింపులనుండి మహి ళల, పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ పి రమేష్ మాట్లాడుతూ పోలీసుల సేవ పై అవగాహన కల్పించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం యొక్క విశిష్ట త అధి కార ం ల ం విద్యార్థులకు ఈ దినోత్సవం గురించి వివరిస్తూ వారి యొక్క త్యాగాన్ని స్మరించుకోవడం విధి నిర్వహణలో, దేశ అంతర్గత భద్రతను కాపాడటంలో తమ ప్రాణాలను అర్పించిన వేలాది మంది అమర పోలీసుల త్యాగాలను ప్రతి ఏటా అక్టోబర్ 21న (ఆ వారంలో) స్మరించుకుంటామన్నారు .శాంతి భద్రతలు పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని. ప్రజలు నిశ్చింతగా జీవించడానికి అవసరమైన శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలు శ్రమిస్తారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112 ద్వారా ఎటువంటి ఆపద వచ్చినా, అందరికంటే ముందు స్పందించి ప్రజలకు సహాయం అందించేవారు పోలీసులేనన్నారు.అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దేశభక్తి, పోలీసుల పట్ల గౌరవం పెరగాలని యస్ ఐ తెలిపారు.

## విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయ బృందం



**టీ మీడియా, అక్టోబర్ 24 మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని అనంతరం శివారు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఉమామహేశ్వర్ 9వ తరగతి ఇటీవల మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ ఉర్సు పోటీలలో పాఠశాల నుంచి వరంగల్ జిల్లా తరఫున పాల్గొనగా అందులో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది .అని ప్రిన్సిపల్ జి. ఉపేందర్ రావు తెలిపారు . జమ్మూ కాశ్మీర్లో ఈనెల 26 నుంచి 30 వరకు జరిగే అండర్ 17 ఎస్ జి ఎఫ్ ఐ జాతీయస్థాయి ఉర్సు పోటీలకు ఎంపికయ్యారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి ఉమామహేశ్వర్ ని ప్రిన్సిపాల్ జి .ఉపేందర్ రావు, పిడి కె ఎస్ వర్మ, ఉర్సు మహబూబాబాద్ జిల్లా సెక్రటరీ జావిద్, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 29న కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా

### - సీపీఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్



**ఖమ్మం, అక్టోబర్ 24, టీమీడియా :** నగరంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 29 బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సీపీఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ తెలిపారు. శుక్రవారం వైరా రోడ్ రామకృష్ణ భవన్ లో పార్టీ ఖనాపురం హవేలీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు అని, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కూడా నత్తనడకన సాగుతోంది అని ఆరోపించారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదు అని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ పేదలు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి అని విమర్శించారు. రెండు వేల పెన్షన్ పెంచుతాం అని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని హడావిడి చేసి అసలైన అర్హులకు రేషన్ కార్డులు అందలేదు అని పేర్కొన్నారు. దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం పాలకవర్గం వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. వైరా రోడ్ లో పాదచారులు కోసం మినీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై బుధవారం జరగబోయే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమయంలో హవేలీ పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు పి రమ్య తదితరులు పాల్గొన్నారు

## పద్ధతి మార్చుకోవడం లేదని భార్య హత్య

**టీ మీడియా,అక్టోబర్24,ఏన్కూరు:**ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కాలనీ నాచారం గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధం అనుమానంతో భర్త భార్యను గొడ్డలితో నరికి చంపాడు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన తాటి రామారావు, తాటి గోవర్ధన దంపతులు కొన్ని సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే ఇటీవల గోవర్ధన మరో వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తోందన్న అనుమానంతో దంపతుల మధ్య విభేదాలు చెలరేగాయి. భర్త రామారావు పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో చర్చించినా గోవర్ధనలో మార్పు రాకపోవడంతో ఆయన తీవ్ర ఆవేశానికి గురయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున రామారావు భార్య గోవర్ధనపై గొడ్డలితో దాడి చేసి అక్కడికక్కడే హత్య చేశాడు. అనంతరం హత్యకు ఉపయోగించిన గొడ్డలితో సహా స్వయంగా పోలీస్ స్టేషన్కు వెళ్లి లొంగిపోయాడు. మృతురాలు గోవర్ధనకు ముగ్గురు సంతానం ఉన్నారు. ఈ ఘటనతో గ్రామం ఒక్కసారిగా షాక్కు గురైంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.







### సింగరేణి మండలంలో

# భూ నిర్వాసితుల పై నిర్లక్ష్యం

### కుర్చీలు లేక సగం మంది నిలుచునే

**టీ మీడియా, అక్టోబర్ 24, సింగరేణి(కారేపల్లి):**డోర్నకల్-భద్రాచలం రెండవ రైల్వే లైన్ విస్తరణలో భాగంగా భూసేకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన గ్రామసభలో నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది. గ్రామసభకు భారీ సంఖ్యలో భూ నిర్వాసితులు హాజరయ్యారు. అయితే అధికారుల నిర్లక్ష్యంతో సరిపడ కుర్చీలు ఏర్పాటు చేయకపోవడంతో సగం మంది కూర్చుని, మిగతా సగం మంది నిల్చుని ఉండే పరిస్థితి నెలకొంది. అధికారులు పరిహారం, పునరావాస చర్యలపై వివరాలు చెబుతుండగా ప్రజలు నిలుచునే పరిస్థితి ఏర్పడడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మాకు భూములు పోతున్నాయి, కనీసం కుర్చీలు కూడా వెయ్యరా? అంటూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు వినాల్సిన రెవెన్యూ అధికారులు ప్రజలతో ఇలా వ్యవహరించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భవిష్యత్లో ప్రజా సమావేశాలు నిర్వహించే సమయంలో కనీస సదుపాయాలు కల్పించాలని, భూ నిర్వాసితులను గౌరవంగా పరిగణించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్నికల కోడ్ రద్దయినా.

- విగ్రహాలకు ముసుగులు తొలగించరా
- సింగరేణిలో నిర్లక్ష్యం





**టీ మీడియా,అక్టోబర్24,సింగరేణి(కారేపల్లి):**ఎన్నికల కోడ్ వాయిదా పడినా, గ్రామాల్లో రాజకీయ నాయకుల విగ్రహాలపై వేసిన ముసుగులు సింగరేణి మండలంలో మాత్రం అలాగే ఉండిపోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల నియమావళి ప్రకారం కోడ్ అమల్లో ఉన్నప్పుడు రాజకీయ వ్యక్తుల విగ్రహాలను ముసుగులతో కప్పివేస్తారు. అయితే కోడ్ ఎత్తివేయబడిన తర్వాత కూడా అధికారులు ముసుగులను తొలగించకపోవడం వారి నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. కొన్ని గ్రామాల్లో నేతల విగ్రహాలు పండుగల సందర్భంలో పూలదండలు, పూజలు లేకుండా ముసుగులతోనే ఉండిపోవడం చూసి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ వాయిదా పడ్డా, అధికారులు మాత్రం ఇంకా ముసుగులు తొలగించాలానే ఆలోచనే రాలేదు. ఇది వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు తక్షణమే విగ్రహాలపై ఉన్న ముసుగులను తొలగించి, సాధారణ పరిస్థితులు పునరుద్ధరించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. కోడ్ ఎత్తివేత తర్వాత కూడా వ్యవస్థ నిద్రమత్తు లోనే ఉందన్న విమర్శలు ఎగసిపడుతున్నాయి.

# సమర్థవంతమైన వైద్య సేవలు



### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ మీడియా,అక్టోబర్24,భద్రాద్రికొత్తగూడెం:**ప్రజలకు సకాలంలో, సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమానికి సంబంధించి, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ముందస్తు ఏర్పాట్లను మరియు ఆరోగ్య కేంద్రాల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. కలెక్టర్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దవాఖాన , ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలలో వైద్య సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, శానిటేషన్, టీకా కార్యక్రమాల పురోగతి, గర్భిణీ స్త్రీలు మరియు శిశువులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసూతి గది, ఔషధ నిల్వ గది, ఔషధ నిల్వల పట్టిక, ల్యాబ్, అవుట్పేషెంట్ విభాగం, శానిటేషన్ విభాగం, పేషెంట్ వేటింగ్ హాల్స్ సవివరంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచి, రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆయుష్మాన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటనకు ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి, అని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. పేద , మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో శుభ్రత, పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బయో వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రోగులకు అవసరమైన సేవలు సమయానికి అందేలా చర్యలు కొనసాగించాలన్నారు. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటన విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు మరియు వైద్య సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.